నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం
04 సెప్టెంబర్ 2025 పేజీలు : 08





## టీడీపీ హయాంలోనే
# పొదలకూరు అభివృద్ధి


- వైసీపీ పాలనలో లెక్కకు మించి అరాచకాలు..
- కూటమి ప్రభుత్వ పాలనతో ప్రజలకు మంచి రోజులు
- 204 రోజులు అజ్ఞాతంతో రికార్డు సృష్టించిన కాకాణికి డబుల్ డాక్టరేట్ ఇవ్వాల్సిందే..
- ఆయన చీమకు కూడా ద్రోహం చేయరంట
- నిజమే.. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలకు మాత్రమే ద్రోహం చేస్తాడు

పొదలకూరు, మేజర్‌న్యూస్ :

తెలుగుదేశం పార్టీ హయాంలోని పొదలకూరు ప్రాంతం అభివృద్ధి చెందిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా తలచీరు మస్తాన్ బాబు బుధవారం పదవీ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి

-మిగతా 2లో

పొదలకూరు పీఏపీఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి





## యూరియా కొరత వెనుక
## రూ.200 కోట్ల
# అవినీతి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలో యూరియా కొరత వెనుక రూ.200 కోట్ల అవినీతి ఉందని, ఉద్దేశపూర్వకంగానే ఎక్కువ యూరియాను ప్రైవేట్ మార్కెట్‌కు తరలించారని వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అందుకే రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ నుంచి యూరియా పంపిణీ కావడం లేదని ఆయన గుర్తు చేశారు. యూరియా కావాలన్న రైతుల మాట వినిపించకుండా, నిర్దాక్షిణ్యంగా గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో యూరియా కొరత,

మిగతా 2

- ఉద్దేశపూర్వకంగానే ప్రైవేట్ మార్కెట్‌కు యూరియా తరలింపు
- అందుకోసమే.. రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ నుంచి పంపిణీ లేదు
- రూ.600కు బస్తా యూరియా దొరకని పరిస్థితి
- యూరియా కొరత మాట వినిపించవద్దంటున్న ప్రభుత్వం
- గ్రీవెన్స్‌లో అర్జీలు ఇవ్వకుండా రైతులను అడ్డుకుంటున్నారు
- యూరియా కొరత, రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- 9న ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన
- కాకాణి ధ్వజం



## వ్యర్థాల తొలగింపును
## పరిశీలించిన కమిషనర్



నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో మురుగునీటి కాలువలలో వ్యర్థాలను తొలగించే ఎక్స్కవేటర్ మిషన్ పనితీరును ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ అనిల్ కుమార్, ఇతర అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.

## గ్రామీణాభివృద్ధే
# ప్రభుత్వ లక్ష్యం

- కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 14 నెలలో కొడవలూరు మండలంలో 3.45 కోట్లతో అభివృద్ధి పనులు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇళ్ళు నిర్మించి ఇస్తుంది
- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తలపెట్టిన పీ4లో నాయకుల భాగస్వామ్యం అవసరం
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగానే పేదల ఇళ్ల నిర్మాణంలో జాప్యం
- అధికారులతో సమన్వయం చేసుకొని స్థానిక సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గుంతలమయంగా ఉన్న రోడ్లను బాగు చేస్తామన్న ఎన్నికల నాటి హామీని ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామంలో 1 కోటి 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. యల్లాయపాళెం గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ఆమె ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 40 ఏళ్ల నుంచి నిర్మాణానికి నోచుకోని 65 లక్షలతో దాసరిపాళెం వద్ద మెయిన్ రోడ్డు, 10 లక్షలతో ముస్లిం కాలనీలో

మిగతా 2లో

## మాలేపాటి కుటుంబం నుంచి
## డీఆర్ ఛానల్‌ను కాపాడాలి




టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబం నుంచి డీఆర్ ఛానల్‌ను కాపాడాలని, ఇప్పటి ఆక్రమించిన కాలువ శివాయి భూమిని వెలికితియ్యాలని మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు వైసీపీతో చీకటి కాపురం చేస్తున్న మాలేపాటి పద్ధతులు మానుకోవాలని దగదర్తి మండల టీడీపీ నాయకులు మండిపడ్డారు.

వివరాలు 8లో

# టీడీపీ హయాంలోనే పొదలకూరు అభివృద్ధి

*(మొదటి పేజీ తరువాయి)*

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కండలేరు ఎడమ కాలువ లిఫ్ట్, సోమశిల దక్షిణ కాలువ, సామాజిక ఆరోగ్య కేంద్రం, మెగా మినరల్ వాటర్ ప్లాంటు, ఐటీఐ నిర్మాణం ఇలా అన్ని తాను చేసినవేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాగానే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి రూ.92 లక్షలు సీఎస్ఆర్ నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రంలో వసతులు కల్పించామన్నారు. ఏడు మండలాల ప్రజలకు ఈ డయాలసిస్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. డయాలసిస్ సెంటర్‌లో 5 బెడ్లు ప్రభుత్వం మంజూరు చేస్తే, ఎస్ఈఐఎల్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో మరో మూడు బెడ్లు ఏర్పాటు చేయించానని వివరించారు. తాజాగా రూ.60 లక్షలతో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు నిర్మించామని తెలిపారు. అలాగే రూ.18 లక్షల సీఎస్ఆర్ నిధులతో బాలికల హాస్టళ్లలో మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించామని చెప్పారు. 18ఆర్ కాలువ కల సాకారం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. అంతే కాకుండా పొదలకూరులోని డీఎన్ఆర్ బాలి కల ఉన్నత పాఠశాలను సీఎస్ఆర్ నిధులతో మోడల్ పాఠశాలగా మారుస్తామని హామీనిచ్చారు. గతంలో నెల్లూరు జిల్లా రాజకీయాలు ఎంతో హుందాగా జరిగేవని నేడు జిల్లా రాజకీయాలు కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1968లోనే మా తండ్రి అల్లీపురంలో ఇల్లు కట్టించారు.. ఈ రోజుకీ అదే ఇంట్లో ఉంటున్నామని, రావుల అంకయ్య గౌడ్ ఇల్లు కట్టించే వరకు పూరి గుడిసెలో ఉన్న పెద్దమనిషి ఇప్పుడు తనది అతని స్థాయి కాదని మాట్లాడడం ఆస్యాస్పదమని కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నిజంగా నాది ఆ స్థాయి కాదని.. ఆర్డీఓ కార్యాలయంలో, జిల్లా కోర్టులలో నేను దొంగతనాలు చేయలేనని వ్యంగ్యంగా అన్నారు. మేం ఉన్న ఆస్తులు అమ్ముకున్నాం కానీ.. ఊళ్లోళ్ల డబ్బుతో కరోనా హౌస్ కట్టుకోలేదని ఆరోపించారు. నిత్యం నాపై తిట్లపురాణం చదివేవారు రాజకీయంగా భిక్ష పెట్టిన పొదలకూరు మండలంలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఒక్క పనైనా చేశారా అంటూ ప్రశ్నించారు.



అప్పట్లో వైసీపీ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన మస్తాన్ బాబుతోపాటు ఆయన కుటుంబానికి నరకం చూపించారని గుర్తు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 50 మందికి పైగా అక్రమ కేసులతో జైలు జీవితం గడిపారని, అమాయకుల ఆస్తులు విధ్వంసానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై 18 అక్రమ కేసులు బనాయించిన పెద్దమనిషి చీమకు కూడా ద్రోహం చేయరంట.. నిజమే ఆయన చీమలు, దోమలకు అన్యాయం చేయరు.. బీసీలు, దళితులు, గిరిజనులకే చేస్తారని కాకాణిని ఉద్దేశించి అన్నారు. అప్పట్లో నకిలీ డాక్యుమెంట్ల కేసులో 60 రోజులు ఊళ్లో కనిపించకుండా పోయాడని, ఇప్పుడు రుస్తుం మైన్ కేసు నమోదు కాగానే.. చింతామణిలో 57 రోజులు గడిపారని, మరో 87 రోజులు అరణ్యవాసం (జైలు)లో ఉన్న వ్యక్తి కాకాణి అని అన్నారు. జిల్లాలో జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసి 204 రోజులు కనిపించకుండా తిరిగిన వ్యక్తికి రెండో పి.హెచ్.డీ ఇవ్వాల్సిందేనని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కార్యక్రమంలో ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ కనీస వేతన బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంపులూరు అరుణ, జనసేన నియోకవర్గ ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ పరిశీలకులు దావా పెంచలరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు బొమ్మి సురేంద్ర, జెన్ని రమణయ్య, మనుబోలు పీఏసీఎస్ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, టీపీ గూడూరు పీఏసీఎస్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

సీసీ కం బీటీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అవసరమన్న వాస్తవాన్ని గుర్తించి కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో కొడవలూరు మండలంలో 3 కోట్ల 45 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఆమె వివరించారు. ఎన్నికల ప్రచార సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. యల్లాయపాలెం పంచాయితీ పరిధిలోని రామాపురంలో గుంతలమయమై ఉన్న రోడ్డును 10 లక్షల రూపాయలతో పునర్నిర్మాణం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 10 లక్షల ఎంపీ లాడ్స్ ద్వారా యల్లాయపాళెం గ్రామ స్మశానవాటిక ప్రహారి గోడ నిర్మాణ పనుల గురించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. పాటూరు-యల్లాయపాళెంల మధ్య అధ్వానంగా ఉన్న రోడ్డు నిర్మాణానికి 40 లక్షలతో ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.



పల్లెపండుగ అనే కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలియ చేశారు. అధికారులతో సమన్వయం చేసుకొని పెన్షన్, రేషన్‌కార్డులు తదితర స్థానిక సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని కోరారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తలపెట్టిన పీ4 కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం అవసరమని, నిరుపేదలను గుర్తించి వారికి సహాయ పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు సూచించారు. గత ప్రభుత్వ అస్పష్ట, అసమర్ధ నిర్ణయాల కారణంగా అర్హులకు సకాలంలో ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ కేతు వెంకటరమణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జీవీయన్ శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీ గరికపాటి రాజా, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర, భూలోకం విజయ్ కుమార్, టిడిపి క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## యువతకు ప్రోత్సాహకంగా క్రీడా కిట్ల అందజేత

**క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువతను క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా కిట్లను అందజేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుధవారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్రమం కింద కోవూరు మండల యువతకు 30 క్రికెట్, 30 వాలీబాల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారని, ఆయన ప్రోత్సాహంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే తాము ఎంతో సంతోషిస్తామని వెల్లడించారు. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్, మాజీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏసీ కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జనరల్ బాడీ సమావేశం ఏసి కూరగాయల మార్కెట్ హమాలి కార్మికుల విశ్రాంతి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు రూరల్ కార్యదర్శి కే.పెంచల నరసయ్య మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించాలని కోరారు. హమాలీ కార్మికులందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఏసీ కూరగాయల మార్కెట్ పరిధిలో ఉన్న హమాలీ కార్మికులు, చిరు వ్యాపారులు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 7న ఎంవీఎస్ కళ్యాణ మండపంలో జరిగే సిఐటియు రూరల్ మహాసభలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 9 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కే.రత్తయ్య, బి.అంజిరెడ్డి, ట్రెజరర్‌గా సిహెచ్ తిరుపతిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బి.నాగిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తిరుపాల్ రావు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## యూరియా కొరత వెనుక రూ.200 కోట్ల అవినీతి

*(మొదటి పేజీ తరువాయి)*

రైతాంగం సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఏటా దాదాపు 7 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంటుందని పేర్కొన్నారు. దాంట్లో ఏకంగా 5 లక్షల టన్నుల వరకు యూరియాను వ్యాపారులకే ఇచ్చేస్తే రైతులకు ఎలా అందుతుందిని అందుకే వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో బస్తా మీద రూ.200 నుంచి రూ.300లు అధిక ధరకు విక్రయిస్తున్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ వ్యవహారంలోనే దాదాపు రూ.200 కోట్లు చేతులు మారినట్టు స్పష్టంగా అర్థమైపోతుందన్నారు. దీని వల్ల రైతుల జేబులకు చిల్లు పడుతోంది. మరి ఆ డబ్బంతా జేబుల్లోకి వెళ్లిందో త్వరలోనే తేలుస్తామన్నారు. డిమాండ్‌కు తగిన యూరియాను ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా పంపిణీ చేయకుండా, ప్రైవేటు మార్కెట్‌కు చాలా ఎక్కువ సరుకు పంపించడం వల్ల అది బ్లాక్ మార్కెట్‌కు చేరిందన్నారు. అందుకే గతంలో రూ.270కే దొరికిన యూరియా బస్తా, ఇప్పుడు రూ.600 పెట్టినా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. యూరియా దొరక్క రైతులు నానా ఇబ్బంది పడుతుంటే, సమస్య పరిష్కారంపై ఏమాత్రం దృష్టి పెట్టని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు.. వారిని అవమానపర్చేలా మాట్లాడారని ఆరోపించారు. పెళ్లిళ్లలో భోజనం కోసం బఫే వద్ద ప్లేటు పట్టుకుని నిలబడినట్లు, రైతులు కూడా యూరియా కోసం నిలబడలేరా అని వ్యాఖ్యానించడం ఘోరమన్నారు. ఈ వ్యాఖ్యలపై వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి. డిమాండ్‌కు తగిన యూరియాను కేంద్రం నుంచి రప్పించడంలో విఫలమైన టీడీపీ కూటమి ప్రభుత్వం.. ఆ సమస్యను లేవనెత్తే రైతుల గొంతు నొక్కాలని చూస్తోందన్నారు. యూరియా కొరతపై ఎక్కడైనా రైతులు నిరసనకు దిగితే, నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తున్నారు. చివరకు గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు కోసం వస్తున్న రైతులను కూడా దారుణంగా అరెస్ట్ చేసి వేధిస్తున్నారన్నారు. అసలు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా ఎందుకు పంపిణీ చేయడం లేదని, దీనికి సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని తెలిపారు. యూరియా దొరక్క దాదాపు మూడు నెలలుగా రైతులు తీవ్ర ఇబ్బంది పడుతుంటే, ఇన్నాళ్లూ కుంభకర్ణుడిలా నిద్రపోయిన మంత్రి కె.అచ్చెన్నాయుడు తమ పార్టీ నిరసన కార్యక్రమాన్ని ప్రకటించడంతో హడావుడిగా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి, యూరియా కొరత లేదని చెప్పే ప్రయత్నం చేశారన్నారు. కేంద్రం నుంచి యూరియా వస్తున్నా.. బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుంటే ఏం చేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం చెప్పకుండా రైతులు ఆ మాత్రం క్యూ లైన్లలో నిలబడలేరా అని ఎగతాళిగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. యూరియా కొరతపై చివరకు టీడీపీ అనుకూల పత్రికల్లో రాస్తున్నా.. మంత్రి కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్రం కేటాయించిన యూరియాలో సింహభాగం ప్రైవేటు డీలర్లకు ఇచ్చేయడం వల్లే కొరత ఏర్పడిందని మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారని, రైతు ప్రయోజనాలను ఫణంగా పెట్టి నిబంధనలను అతిక్రమించి మరీ 50 శాతం కన్నా అధికంగా ప్రైవేట్ డీలర్లకు ఎందుకు కేటాయించాల్సి వచ్చిందో మంత్రి చెప్పాలని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని వివరించారు. వ్యవసాయ అవసరాలను ఫణంగా పెట్టి, రైతులను దోచుకోవడానికి కూడా ప్రభుత్వం ఏమాత్రం సిగ్గు పడటం లేదని, ఒకవైపు యూరియా దొరకడం లేదని, మరోవైపు పండిన పంటలకు మద్దతు ధర లభించక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఉచిత పంటల బీమా లేక ప్రకృతి వైపరీత్యాలు సంభవించి, పంట నష్టం జరిగితే కనీసం పరిహారం కూడా అందడం లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై ఈనెల 9న వైయస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతోందని, ఆ రోజున ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, ఆ తర్వాత ఆ అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తామని వివరించారు.

# జిల్లాకు మంచి పేరు తీసుకొని రండి : జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మందిరం నందు మహిళా స్నేహ పూర్వక గ్రామ పంచాయతీలుగా ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీల నందు థీమ్-9 పై శిక్షణా కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. భారత ప్రభుత్వం వారు మన దేశ ప్రాధాన్యతలకు అనుగుణంగా 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 9- థీమ్స్ గా నిర్దేశించి, మహిళ, బాలిక స్నేహ పూర్వక గ్రామ పంచాయతీ ను థీమ్-9 లో పొందుపరిచారని తెలిపారు. గ్రామ పంచాయతీలు మన దేశంలోని ప్రాథమిక పరిపాలనా వ్యవస్థ, ఇది గ్రామీణాభివృద్ధికి కీలక కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీలు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు. సమాజంలో మహిళల పాత్రను గుర్తించి, వారి సౌలభ్యం, భద్రత, అభివృద్ధికి సహకరించే విధంగా గ్రామ పంచాయతీలు పనిచేయాలన్న దిశగా 'మహిళా స్నేహ పూర్వక గ్రామ పంచాయతీలను' ఎంపిక చేయడమైనదని అన్నారు. పలు అంశాలపై ఎం ఓటిస్ శిక్షణకు హాజరైన వారికి అవగాహన కల్పించారు. శిక్షణకు హాజరైన అందరు అన్ని అంశములపై పూర్తి అవగాహన పెంచుకొని మీ మీ గ్రామ పంచాయతీలలో 100 శాతము




లక్ష్యాలను పొందే విధంగా చూడాలని కోరుతున్నాను అని అన్నారు. మీ మీ గ్రామ పంచా యతీల రూపురేఖలు మార్చుటకు మీ వంతు కృషి చేసి జిల్లాకు మంచి పేరు ను తెవాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓటి, ఇతర సహాయ సిబ్బంది, శిక్షణకు హాజరైన 9 గ్రామ పంచాయతీల నుండి వచ్చిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలు, వెల్ఫేర్ అసిస్టెంటులు, మహిళా సంరక్షణ కార్యదర్శిలు, గ్రామ రెవెన్యూ అధికారిలు, ముగ్గురు విఓస్, ఎఎన్ఎంలు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లలలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు టీడీపీ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే కావ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శక్తి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు బస్సులలో ఉచితంగా ప్రయాణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానంలో శ్రీ శక్తి పథకం ఒకటి అది ఆగస్టు 15వ తారీకు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రారంభం కార్యక్రమం జరిగింది. కావలి పట్టణంలో బుధవారం ఈ కార్యక్రమానికి బాసటగా శ్రీ శక్తి కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా మహిళలు సెల్ఫీ పాయింట్ దగ్గర నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు మహిళలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై మొదటిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలు సృష్టికి మూలమన్నారు. స్త్రీలకు ఎన్నో సంక్షేమ పథకాలకు అమలు చేసింది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. భవిష్యత్తులో వడ్డీ లేని రుణాలు పది లక్షల వరకు అందించే పథకం అమల్లోకి రానున్నదని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని తెలిపారు. మహిళల ఖాతాల్లో గ్యాస్ సిలిండర్ల సబ్సిడీని జమ చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా విద్యార్థుల చదువు కోసం ప్రతి విద్యార్థికి 13వేల రూపాయల ఆర్థిక సహాయం, యూనిఫామ్‌లు, పుస్తకాలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. మహిళలు ఓటు శక్తితో సమాజంలో మార్పు తేగలరని తెలిపారు. మహిళలకు అందిస్తున్న పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అండగా వ్యవసాయ సహకార సంఘం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మండలంలోని రైతులకు సేవలందిస్తామని నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలోనీ నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సాకార సంఘం కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కావలిశాసనసభ్యులు దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సోమశిల డైరెక్టర్, కావలి కాలవ డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, వ్యవసా సహకార సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, సహకార సంఘం డైరెక్టర్లులు లక్కాకుల మాధవరావు, వాయిల సుధా, మాజీ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ యర్రం వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు నూకసాని శ్రీనివాసులు, జనసేన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో మండలంలోని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వ్యవసాయ సహకార సంఘాలను ఎన్టీ రామారావు బలోపేతం చేశారని, శాసనసభ్యులుగా పనిచేసినగొట్టిపాటి



కొండప నాయుడు, దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి, ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వంటి వారు మొదటగా సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా పనిచేసిన వారేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గన్నిపనేని నాగరాజు, గోచిపాతల సంజయ్, సుభాని, బోగిరి ప్రభాకర్, చిలక జయరామయ్య, మాక, గణేశం రమేష్ రెడ్డి, బిజెపి అధ్యక్షులు వీరాల శ్రీనివాసులు, పుచ్చకాయల రమేష్, కంటేపల్లి కిష్టయ్య, రామారావు, వాసు, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు విభిన్న ప్రతిభావంతుల వైద్య శిబిరం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పోలుబోయిన రమేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయిలో విభిన్న ప్రతిభావంతులైనమూగ చెవుడు మానసిక దృష్టిలోపము గల పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు 0 నుండి 18 సంవత్సరాల విద్యార్థులందరూ అర్హులని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉపకరణాలకు సిఫారస్ చేస్తారని ఆయన తెలిపారు. ఈ శిబిరానికి దివ్యాంగుల పిల్లలు మూడు ఫోటోలు సదరన్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు యుడిఐడి కార్డు రేషన్ కార్డు తీసుకుని కుటుంబ సభ్యులు శిబిరానికి హాజరు కావాలని తెలిపారు శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు ఏసిఐఎం కో సంస్థ ద్వారా వినికిడి యంత్రాలు వీల్ చైర్లు ఏపీ చైర్లు రో లేటర్సు తదితర పరికరాలను అందజేస్తారని తెలిపారు కావున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు.

# అధ్యాపకుల క్రీడలతో సందడిగా వీఎస్‌యూ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో క్రీడా పోటీలు రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు. వారి కృషి వల్లే విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చెందుతున్నాయి. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, బృందస్ఫూర్తి పెంపుదలకు దోహదం చేస్తాయి. ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు. అధ్యాపకుల కోసం 100 మీటర్ల రన్నింగ్, వాలీబాల్, షాట్ పుట్, డిస్క్ త్రో పోటీలు నిర్వహించగా, మహిళా అధ్యాపకుల కోసం ప్రత్యేకంగా 100 మీటర్ల స్పీడ్ వాకింగ్ పోటీ కూడా నిర్వహించారు.మొదటి రోజు షాట్ పుట్, మ్యూజికల్ బాల్, షార్ట్ రన్, డిస్క్ త్రో, త్రో బాల్, చెస్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడల్లో అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా. కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నరు.

# అంగన్వాడీలలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల సచివాలయం పరిధిలోని సేవా జ్యోతి కాలనీ, మట్టంపాడు అంగన్వాడీ కేంద్రాలలో జరిగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంను డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టేపాటి అశోక్ సందర్శించి, గర్భవతులు, టీకాలకు అర్హులైన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు జరిగే తీరును పరిశీలించి ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తకు పలు సూచనలు చేయడం జరిగింది. అలాగే సమాజంలో అర్హులైన పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు వేసుకున్నందువలన పోలియో, క్షయ, కాలేయ వ్యాధుల నివారణ (హెపటైటిస్ బి), కంట వాతం, కోరింత దగ్గు, ధనుర్వాతం, మెనింజైటీస్, న్యూమోనియా, మెదడువాపు జ్వరం, తట్టు పొంగు నివారణ(మీజిల్స్ రూబెల్లా), వ్యాధులు బారిన పడకుండా నియంత్రించ వచ్చునని, వ్యాక్సిన్ వేసిన వారి వివరాలను ఆర్‌సిహెచ్, యూ -విన్ పోర్టల్ నందు నమోదు చేయవలెనని తెలియజేయడం జరిగింది. ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త బి.లక్ష్మి, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

# గిరిజనులకు అన్నదాన కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో టైం టు హెల్ప్ అధ్యక్షులు నందిపాటి రమేష్ వారి మిత్రులు షేక్ సంధాని కుమార్తె షబీనా ఉద్యోగంలో పదోన్నతిని పొందిన సందర్భంగా కావేరి గుంట గిరిజనులకు బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవాధ్యక్షుడు ఎస్కే భాషా, రత్తమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ప్రసాద్ మాట్లాడుతూ.. టైం టు హెల్ప్ అధ్యక్షులు సామాజిక సేవా తత్పురులు నందిపాటి రమేష్ మిత్రులు షేక్ సంధాని కుమార్తె సబీనా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, పదోన్నతి పొందినందున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని వారు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పేదవారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపేష్ బాబు, గిరిజనులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పరీక్షలను నిర్వహించాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేయాలని అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ ఎస్.కె ఖాదర్ వలీ పేర్కొన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ల ఆగస్టు నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి పై నెలవారి సమీక్ష నిర్వహించి తగిన సూచనలు జారీ చేశారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ఇంటెన్స్ ఫైడ్ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం జూన్ నెల 2 నుంచి ప్రారంభం అయినదని దానిలో వల్లనరబుల్ పాపులేషన్ (60సంవత్సరాల పైబడిన వారు, ఐదు సంవత్సరాల క్రితం టిబి వచ్చినవారు, మూడు సంవత్సరాల క్రితం టిబి వచ్చిన వారి ఇంట్లో ఉన్న కాంటాక్ట్స్, డయాబెటిక్, స్మోకర్స్, పోషకాహార లోపం హెచ్ఐవితో బాధపడేవారు) గుర్తించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి తగిన చికిత్స అందజేయాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుసేనమ్మ మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్ అందరూ నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం రక్త నమూనాలు సేకరించి సరియైన ఫలితాలను సకాలంలో అందజేయాలని అందరికీ ల్యాబ్ రికార్డ్స్, ల్యాబ్ సామాగ్రి అందజేయడం జరిగిందని కొత్త రికార్డులో అన్ని వివరాలు నమోదు చేయాలని,ల్యాబ్ టెక్నీషియన్లు అందరు రక్తపూతలు తీయు విధానంను ఏఎన్ఎమ్స్‌కి శిక్షణ ద్వారా పతెలియజేయాలని ఆ రక్త పూతలను సక్రమంగా స్టైన్ చేసి ఫలితాలను నమోదు చేయవలెనని తెలియజేశారు.



అనంతరం రిజర్వ్ సబ్ యూనిట్ అధికారి ఓ.జయరామ్ మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్లు వారాంతపు, మాసాంతపు రిపోర్టులను సకాలంలో అందజేయాలని, వారానికి ఒకసారి ఏఎన్ఎం తీయవలసిన రక్త పూతల గురించి వైద్యాధికారికి తెలియజేసి నిర్ణీత లక్ష్యాలు సాధించాలని నూతనంగా మగ ఆరోగ్య కార్యకర్తలను మలేరియా నిర్మూలన కార్యక్రమం కింద రీ డిప్లయ్మెంట్ చేయడం జరిగిందని వారి ద్వారా కీటక జనిత వ్యాధుల నివారణకు అన్ని రకాల కార్యక్రమాలు జరుగుతాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సబ్ యూనిట్ అధికారి బి.సుధాకర్ రెడ్డి తగు చూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఆఫీస్ సిబ్బంది నెల్లూరు జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# పొదలకూరుకు కాకాణి చేసింది శూన్యం..



- సోమిరెడ్డి చొరవతోనే పొదలకూరు అభివృద్ధి..
- రైతులు, యూరియా గురించి మాట్లాడే అర్హత కాకాణికి లేదు
- పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తనకు రాజకీయంగా జన్మనిచ్చిన పొదలకూరుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసింది శూన్యమని పీఏసీఎస్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు, యూరియా గురించి మాట్లాడే అర్హత కాకాణికి లేదన్నారు. కాకాణి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నేదురుపల్లిలో వందల బస్తాల యూరియాను అక్రమంగా స్టాక్ చేసిన విషయాన్ని తాము బయటపెట్టామన్నారు. దీంతో అప్పట్లో మాపై కక్షకట్టి అక్రమ కేసులతో వేధించాడని గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు యూరియా అందించాల్సిన ధర్మాన్ని కూడా పాటించలేదన్నారు. ఈరోజు నీతులు చెబుతున్న కాకాణి అప్పట్లో ప్రభగిరిపట్నం ఆర్బీకే నుంచి నేదురుపల్లి టీడీపీ నేత రవీంద్ర నాయుడికి యూరియా ఇచ్చారని అధికారులపై కక్షకట్టి ఏఓతో పాటు ఇద్దరు అధికారులను అల్లూరు, ఉదయగిరి, సీతారామపురానికి బదిలీ చేయించిన విషయం మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. ఈరోజు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేయాలని మా నాయకుడు సోమిరెడ్డి సూచిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో కక్షసాధింపులులేవని, పోలీసుస్టేషన్ రికార్డుల్లోనూ అక్రమ హత్యాయత్నం, అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు లేవన్నారు. బాధితులకు నిజంగా అన్యాయం జరిగిన ఘటనల్లోనే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని వారిపై ఎలాంటి ఒత్తిళ్లు లేవన్నారు. అక్రమ కేసులను మా నాయకుడు సోమిరెడ్డి ప్రోత్సహించరని, సోమిరెడ్డి మనస్థత్వానికి, కాకాణి మనస్థత్వానికి చాలా తేడా ఉందన్నారు. ఈ విషయం టీడీపీ శ్రేణులకే కాదు వైసీపీలోని మీ నాయకులకు కూడా తెలుసని చెప్పారు. రాజకీయంగా జన్మనిచ్చిన పొదలకూరు మండలానికి కాకాణి చేసింది శూన్యమన్నారు. సోమశిల దక్షిణ కాలువను గాలికి వదిలేస్తే 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక సోమిరెడ్డి సైఫన్ నిర్మించి ఆ కలను సాకారం చేశారని చెప్పారు. ఈరోజు మా గ్రామాలకు సోమశిల జలాలు వస్తున్నాయంటే సోమిరెడ్డి పుణ్యమేనన్నారు. సోమిరెడ్డి ఆధ్వర్యంలోనే పొదలకూరు మండలం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పెంపులూరు అరుణ, డైరెక్టర్లు అక్కెమ్ సుధాకర్ రెడ్డి, పోతు గుంట రామలింగయ్య నాయుడు, పిఎసిఎస్ డైరెక్టర్లు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, గంటా మల్లికార్జున్ యాదవ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నేదురుమల్లి

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని గిద్దలూరు పంచాయతీలో రెండు రోజుల క్రితం అడపారి శేఖర్ రెడ్డి చనిపోవడంతో విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం సైదాపురం మండలంలోని గిద్దలూరులో వైయస్సార్సీపి నాయకులు భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి అడపారి శేఖర్‌రెడ్డి కుమారులు రాజవర్ధన్, ప్రసాద్ గార్లను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త మేత్రిమల్లి రాంకుమార్‌రెడ్డి తెలియజేశారు. అనంతరం గిద్దలూరు పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు రామ్ కుమార్‌రెడ్డికి పంచాయతీలోని తెలుగు దేశం పార్టీ చేస్తున్న అరాచకాలు గురించి రామ్



కుమార్ రెడ్డికి తెలియజేశారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రోజులన్నీ ఒకే విధంగా ఉండవని మనకు మంచి రోజులు వస్తాయని వైసిపి నాయకులకు కార్యకర్తలకు పార్టీ అండగా ఎల్లప్పుడు ఉంటుందని ఎవరు ఆధార్యపడద్దని నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## రంగనాధ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు పవిత్రోత్సవాలు సందర్భంగా 3వ రోజు బుధవారం ఉదయం 7.30 గంటలకు తిరుమంజనం, 9.30 గంటలకు హెూమాలు, 11.00 గంటలకు దేవస్థానం నందు వున్న నాలుగు సన్నిదులలో పవిత్ర సమర్పణ, సాయంత్రం 5.30 గంటలకు గోపురోత్సవం, హెూమాలు నిర్వహించారు. తదుపరి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఉభయకర్తలుగా చుండూరు వారి వనంతోపు నిర్దిష్ట ధర్మాదాయం, నెల్లూరు వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు కార్యక్రమం నందు పాల్గొనడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపినారు.

## దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే పీర్ మహమ్మద్‌ను కలసిన జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా దూదేకుల సంఘం యూత్ అధ్యక్షులుగా నియమించబడిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే పీర్ మహమ్మద్ ని కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కే పీర్ మహమ్మద్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న దూదేకుల కులస్తుల సమస్యల మీద పనిచేయాలని, జిల్లాలో ఉన్న అన్ని మండలంలో యూత్ కమిటీలను పటిష్ట పరచాలని తెలియజేశారు. జిల్లా యూత్ అధ్యక్షులు మస్తాన్ (అగ్ని) మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న యూత్ కమిటీ లను ఏర్పాటుచేసి త్వరలో దూదేకుల యువ గర్జన పేరుతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. నన్ను దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షునిగా తిరిగి ఎన్నిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు కే పీర్ మహమ్మద్‌కి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు డిపి మస్తాన్‌కి కృత్తతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్ లు పాల్గొన్నారు.

## కందమూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కందమూరు గ్రామంలో పొలం పిలుస్తుంది, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి ఎస్వి నాగమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. సేంద్రీయ వ్యవసాయం గురించి పచ్చి రొట్ట ఎరువులు గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు బి శ్రీదేవి మాట్లాడుతూ.. న్యానో యూరియా, నానో డీఏపీ గురించి వాటి వినియోగం గురించి వివరించడం జరిగింది. అనంతరం నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి నాగమోహన్ మాట్లాడుతూ.. పైరు వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలు వర్తిస్తాయని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసుకునే వీలు ఉంటుందని తెలియజేయడం జరిగింది. అనంతరం పిడిఎంఎస్ కిట్స్ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందమూరు గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో నడిబొడ్డున ఒక బహుళ అంతస్తు నిర్మించి ఉన్నారు. ఈ భవన యజమానికి ఇలా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు కావలిలో చాలా ఉన్నాయి. తను చేసే వ్యాపారం కూడా లైసెన్సు లేకుండా కోట్ల రూపాయలలో వ్యాపారం చేస్తూ అక్రమార్జన అర్జిస్తున్నారు. కానీ ఎవరైనా అధికారులు వెళితే మీకు ఎంత కావాలా అని అడిగి తన దగ్గర ఉన్న అక్రమార్జనతో అధికారులను కొనుగోలు చేస్తున్నారు. నాకేమీ నేను ఏమి చెబితే అధికారులు అది చేస్తారనే ఊహాలో ఉండిపోవడం విశేషం. కావలి పట్టణంలో ఇలాంటి అక్రమాలకు పాల్పడు తున్న వారి ఆట కట్టించే అధికారులేరా.. ఈ భవన నిర్మాణ యజమాని చేస్తున్న వ్యాపారాలపై సిబిఐ అధికారులు ఒక్కసారి పర్యవేక్షణ చేస్తే బాగుంటుందని కావలి పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. అలాగే అనుముతుల్లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఆపైగా లైసెన్సు లేకుండా కోట్ల రూపాయల వ్యాపార లావాదేవులు జరుగుచున్నవి, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై విజిలెన్స్ అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరపాలని, ఇక్కడ జరుగుతున్న అక్రమాల నిగ్గు తేల్చాలని కావలి పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. అసలే ఆ ప్రాంతం రద్దీగా ఉండే ప్రదేశము కనీసం ఆ భవనం నిర్మించేటప్పుడు పార్కింగ్ కూడా లేదు, మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి కరెంటు ట్రాన్స్ఫారం నిర్మించేందుకు పిల్లర్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ భవనం పక్కన పది అడుగుల



రోడ్డు మాత్రమే ఉంది. ఆ రోడ్డులో నిత్యం భారీ వాహనాలు వెళ్లి సరుకులు అన్‌లోడ్ చేస్తుంటాయి. అక్కడ విద్యుత్ ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఉన్నత అధికారులు శ్రద్ధ తీసుకొని ఈ విషయం పర్యవేక్షించాలని, అక్కడ జరగబోయే ప్రమాదాన్ని గమనించాలని ప్రజలు, ప్రజా సంఘాలు ముక్త కంఠముతో కోరుతున్నారు.

## స్మశాన వాటికలను పరిశీలన : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధి లోని సౌత్ మోపూరు గ్రామంలో స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధికారులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించడం జరిగింది. అతి త్వరలో సౌత్ మోపూరు గ్రామంలో ఉన్న రెండు స్మశాన వాటికల అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుతుందని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి కోరుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు రెండూ కళ్ళులా సాగుతున్నాయి. అదేవిధంగా సంవత్సర కాలంలో ఇంత మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపూరు చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్,కనుపూరు కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తుళ్లూరు రామయ్య, టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ టిడిపి అధ్యక్షుడు అన్నం సుధాకర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ చల్లా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీతను క్రమంతప్పకుండా చేపట్టండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా పర్యవేక్షించాలని కమిషనర్ వైఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశు ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం స్థానిక ఆదిత్య నగర్, స్వామిదాస స్కూల్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో డ్రైను కాలువలలో పూడికతీత పనులు జరగక మురుగు ప్రవాహం ఆగి ఉండటాన్ని కమిషనర్ గుర్తించి, వెంటనే పూడికతీత పనులను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కాలువలను మూసివేస్తూ చేపట్టిన నిర్మాణాలను గుర్తించిన కమిషనర్, వెంటనే వాటిని తొలగించి పూడికతీతకు అడ్డంకి లేకుండా చూడాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. అన్ని డివిజన్లలో డ్రైను కాలువలపై అక్రమంగా నిర్మించిన ర్యాంపులు, మెట్లు, ఇతర నిర్మాణాలను గుర్తించి వాటిని యజమానులే స్వచ్ఛందంగా తొలగించుకునేలా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు కొలతలు వేయించి, అసెస్మెంట్ డిమాండ్లతో పోల్చి చూశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ప్లానింగ్ సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల స్థంభ ప్రతిష్ఠ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 51వ శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సంబంధించి బుధవారం ఉదయం 9.25 గంటలకు స్థంభ ప్రతిష్ఠ జరిగింది. అనంతరం శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయదశమి రోజు మహభిషేకం, సామూహిక నవావరణం, సహస్ర నామ పూజ, ఖడ్గమాల పూజ, అష్టోత్తరం, మహాభిషేకం టిక్కెట్లను ఈరోజు నుంచి జారీ చేయుట జరిగినది. ఆసక్తి గల భక్తులు టిక్కెట్టు కౌంటరు నందు తగిన రుసుం చెల్లించి పూజ టిక్కెట్టును పొందవలసినదిగా కోరారు. కార్యక్రమంలో కోటంరెడ్డి సుజితమ్మ, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్కా అహల్య ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వ హణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సూరావఝ్ఝల రఘు రామ మూర్తి, వేదపండిట్ అవ్వారి వెంకట రామ కృష్ణ, ఉప ప్రధాన అర్చకులు కుప్పచ్చి రవీంద్ర, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎన్ పల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పడమటినాయుడు పల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లక్ష్మీ మాధవి హాజరై రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యంగా ఎరువుల వాడకం తగ్గించి అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువులు వేసుకోవాలని సూచనలు చేశారు. అంతేకాకుండా రైతులందరూ ఈ పంట నమోదు చేయించుకొని ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలని తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎన్.కవిత మాట్లాడుతూ.. పంటల బీమా పథకము గురించి వివరించారు. మిరప పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, సహాయ వ్యవసాయ కులు మల్లం కొండయ్య, టిడిపి నాయకులు శ్రీనివాసులు, కొండారెడ్డి, పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 32వ వార్డు భవానిపురంలో కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబరు 22 నుండి అక్టోబర్ రెండు వరకు నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జరగబోవు ఉత్సవాలను భక్తులకు ప్రజలకు ట్రాఫిక్‌కి ఎలాంటి అసౌకర్యం కలకుండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మార్టిన్ పరిధిలోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక చిల్డ్రన్స్ పార్కును సందర్శించారు. పార్క్ ప్రధాన మార్గం, పరిసర ప్రాంతాలలో వివిధ రకాల వీధి వ్యాపారులు రోడ్డు ఆక్రమించి విక్రయాలు జరపడాన్ని గమనించిన కమిషనర్, వారందరినీ మార్జిన్ పరిధిలోనే వ్యాపారాలు నిర్వహించుకునేలా పర్యవేక్షించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పార్కు లోపల వాకింగ్ ట్రాక్, పచ్చదనం, వ్యాయామ వస్తువులు, క్రీడా పరికరాలు తదితర వసతులను కమిషనర్ పరిశీలించారు. పార్కు నిర్వహణ సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రతి ఒక్క సిబ్బంది సందర్శకులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ, పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పరిరక్షించాలని సూచించారు.

# సొసైటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారోత్సవం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు సొసైటీ చైర్మన్‌గా చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా సొసైటీ సీఈఓ మేకల రమణయ్య ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించి తదుపరి డైరెక్టర్లచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సొసైటీ చైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేయడం ఎంతో బాధ్యతను మోయాల్సి వస్తుందని ఆయన అన్నారు. కానీ రైతులకు సేవ చేయడంలోనే తృప్తి ఉంటుందన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి తగిన విధంగా సేవలు అందించడమే మహాభాగ్యంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పార్టీకి పనిచేసిన నాయకులకు సంస్థ స్థానం కల్పిస్తారు. అనడానికి నిదర్శనమే తనకు ఈ పదవిని అందించడం అన్నారు. అంతేకాకుండా ఉదయగిరి నియోజకవర్గంలో ఎప్పుడూ జరగని విధంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేతృత్వంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయన్నారు. ట్రస్ట్ ద్వారా అందించిన సేవలు నేటికీ నిదర్శనంగా నిలుస్తాయని తెలిపారు. అలాంటి గొప్ప నాయకుడు సూచనలు సలహాలతో సొసైటీని మరింతగా అభివృద్ధి చేసేందుకు



డైరెక్టర్లతో కలిసి పని చేస్తానని ఆయన తెలిపారు. ఆయనను ఆయన శ్రేయోభిలాషులు పార్టీ నాయకులు ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి నాయకులు చల్లా శ్రీనివాసులు యాదవ్ ఏగినేని శ్రీనివాసులు నాయుడు షేక్ మహబూబ్ బాషా తెల్లదాల క్రిష్టయ్య దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి భాషిం నరసింహ నాయుడు బోలిగర్ల వెంకటేశ్వర్లు యాదవ్ సానా శివ తదితరులు ఉన్నారు.

# కోన హుండీ ఆదాయం లెక్కింపు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రం శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయం నందు తెదీ 9.06.2025 నుండి 3.9.2025 వరకు అనగా 84 రోజులకు స్వామి వారి అమ్మవారి ఆంజనేయ స్వామి వారి ఆలయం నందు ఉన్న హుండీలు లెక్కింపు ద్వారా మొత్తం రూ.1,13,12,632లు నగదు, మిక్స్ బంగారు ఆభరణాలు 000.210.011 గ్రాములు, వెండి ఆభరణాలు 004.250.000 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఏ 100 డాలర్ -1, యుఎస్ఏ 20 డాలర్స్-1, యుఎస్ఏ 10 డాలర్స్-1, యుఎస్ఏ 1 డాలరు -1, కువైట్ 1/2 దినార్లు -2, కువైట్1 దినార్లు-4, కువైట్ 1/4 దినర్లు-2.10 దినార్స్ -1.5 దినార్స్-3, క్వాటర్ 1 రియల్ - 2, క్వాటర్ 5 రియల్ -1, క్వాటర్ 10 రియల్- 1, కొరియ 1000 వోన్-4, కొరియ 10000 వోన్-4, కొరియ 5000 వోన్ - 1, ఆస్ట్రేలియన్ 5 డాలర్స్- 1, యూరోపియన్ 20 యూరో -1, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బహరేన్ 1 దినార్-2, సౌదీ అరేబియన్ 50 రియల్-1, అరబ్ ఎమిరేట్స్ 10 దిరామ్స్ -2 మరియు శ్రీ వారి నిత్యాన్నదాన హుండీ ద్వారా రూ.4,65,942/- వచ్చింది. హుండీ లెక్కింపునకు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి గారు,ప్రధాన అర్చకులు, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీస్ వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం నెల్లూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ జనార్ధనరెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాబు హాజరయ్యారు. హుండీల ద్వారా వచ్చిన మొత్తంను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్‌కు జమ చేయడం జరిగిందని ఆలయ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# నెల్లూరులో 999రూ. లకే భుజం నొప్పి స్క్రీనింగ్ పరీక్షలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భుజం నొప్పితో సుదీర్ఘకాలంగా బాధపడుతున్న వారి కోసం నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. కేవలం 999 రూపాయలకే స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 31వ తేదీ వరకూ ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని డాక్టర్ శ్రీరామ్ సతీష్ వెల్లడించారు. అపోలో హాస్పిటల్ రోబోటిక్ ఆర్థోప్లాస్టీ డాక్టర్ వివేకానందరెడ్డి, రోబోటిక్ జాయింట్ రీ ప్లేస్ మెంట్ నిపుణులు డాక్టర్ ఎం.శశిధర్ రెడ్డి, జాయింట్ రీ ప్లేస్ మెంట్ సర్జరీ నిపుణులు డాక్టర్ సి.విక్రమ్ రెడ్డితో కలిసి బుధవారం నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీరామ్ సతీష్ మీడియా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుజం నొప్పితో బాధపడే వారికి 999/- ప్యాకేజీలో భాగంగా డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటూ ఆర్‌బిఎస్, సిబిసి, యూరిక్ యాసిడ్, క్రియేటినినే, ఎక్స్ రే (షోల్డర్), ఎక్స్ రే సిస్పైన్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. దీర్ఘకాలికంగా భుజం నొప్పితో బాధపడే వారికి నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో



విజయవంతంగా శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామన్నారు. అనుభవజ్ఞులైన వైద్య బృందం అందుబాటులో ఉందని, అత్యాధునికి రోబోటిక్ విధానంతో తమ వైద్య బృందం భుజం నొప్పిని మాయం చేయగలరని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనిట్ హెడ్ బాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# పురుగుమందుల దుకాణాలను తనిఖీ

**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలోని చెన్నూరు, దగదర్తి గ్రామాలలోని ఎరువుల, పురుగు మందుల షాపులను నిఘా, పర్యవేక్షణ శాఖ వారు తనిఖీ చేయడం జరిగింది. చెన్నూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, శ్రీ అన్నపూర్ణ రైతు డిపో షాపులను తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా ఉన్నాయని ధ్రువీకరించారు. తర్వాత దగదర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాప్ నందు తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, దగదర్తి మాట్లాడుతూ షాపు నందు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులకు రైతులకు కచ్చితంగా బిల్ ఇవ్వాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినచో 6ఎ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, స్టాక్ నిల్వ బోర్డు, స్టాక్ రికార్డులు ఈ పాస్ మిషన్ తో సరిపోలాలని తెలియజేశారు. ఈ తనిఖీలలో ఎ.శ్రీహరి రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పి.వేణుగోపాలరావు, వ్యవసాయాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలుష్యం మీ కళ్ళకు కనపడలేదా ?

▸ గ్రామ సభలో అధికారులపై నేలటూరు ప్రజలు ఆగ్రహం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల కాలుష్యం మీ కళ్ళకు కనబడలేదా అంటూ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులపై నేలటూరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామం తరలింపు పైన అధికారులు గ్రామసభ ఏర్పాటు చేయగా అన్ని వర్గాల వారు హాజరయ్యారు. ఆర్డీవో అనూష, తహసిల్దార్ స్వప్న, ప్రభుత్వ, ప్రైవేట్ థర్మల్ కేంద్రాల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారుల పైన అసహనం వ్యక్తం చేశారు. గ్రామస్తులు తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేసుకున్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత గ్రామాన్ని పంపించాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించారు. పునరావాసం కేంద్రంలో నిర్మిస్తున్న పక్కా గృహాలు నాసిరకంగా ఉన్నాయని గ్రామస్తులు కాంట్రాక్టర్‌పై ఆరోపణ చేశారు. తరలింపు ఆలస్యం అవుతుందని కాలుష్యంలో ఎలా ఉండాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల అభిప్రాయాలను కలెక్టర్‌కు తెలియజేస్తామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆనంద రావు ఉత్తర క్రియల్లో.. వైసీపీ ప్రముఖులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ తండ్రి అయిన ఆనందరావు ఉత్తర క్రియాలలో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య వెంకటగిరి సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కాకాణి కుమార్తె కాకాణి పూజితమ్మ, పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, వైఎస్‌ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# ఆనంద రావుకు నివాళి : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా రాపూరులో ఎమ్మెల్సీ మేరీగ మురళిధర్ తండ్రి మేరీగా ఆనంద రావు పెద్ద కర్మకు వైఎస్‌ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం హాజరై ఆనంద రావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక వైస్సార్సీపీ నేతలను చంద్రశేఖర్ రెడ్డి కలుసుకొని వారితో ఆప్యాయంగా మాట్లాడారు.

# సిటీ పరిధిలో జోనల్ ఇన్‌చార్జ్‌లు

**నెల్లూర కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని సిటీ నియోజకవర్గంలో అన్ని మున్సిపల్ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకు జోన్లో వారీగా నలుగురు అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ బుధవారం నియమించారు. నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి జోనల్ 1, జోనల్ టు అధికారిగా టిపిఆర్‌ఓ ఎన్ వాసు బాబు, జోనల్ త్రీ అధికారిగా డిప్యూటీ డైరెక్టర్ ఎం. మాధురి, జోనల్ ఫోర్ అధికారిగా సూపరింటెండెంట్ ఎ.ప్రవీణ్‌ను నియమించి వారికి డివిజన్లో కేటాయించారు.

# ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధులుగా పనిచేయండి

- ఎమ్మెల్యే సమక్షంలో విడవలూరు, పార్లపల్లి, వరిణి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం
- మాది రైతు సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
- సీఎంతో మాట్లాడి రెండో పంట ధాన్య సేకరణకు ప్రయత్నిస్తాను
- ప్రభుత్వ సబ్సిడీలు ఇతర సంక్షేమ పథకాలు రైతులకు వివరించండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. విడవలూరు గ్రామంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో విడవలూరు, పార్లపల్లి, వరిణి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. విడవలూరు సొసైటీ ఛైర్మన్‌గా పొన్నలూరు పురంధర్ రెడ్డి సభ్యులుగా చింతగింజల కృష్ణ, తిరకాల నాగేశ్వరరావు పార్లపల్లి సొసైటీ ఛైర్మన్‌గా వేగూరు చంద్ర, సభ్యులుగా బత్తిన రామసుబ్బారెడ్డి, సీహెచ్ కామేశ్వరమ్మ, వరిణి సొసైటీ ఛైర్మన్‌గా కొడిమెర్ల వెంకటేశ్వర్లు, సభ్యులుగా నాటారు విజయకుమార్, కుదుముల వెంకటస్వామి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమన్నారు. వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధులుగా పనిచేయాలని పదవులు స్వీకరించిన నాయకులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ రైతులకు అండగా నిలవాలని కోరారు. అన్నదాతలకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రబాబు పాలనలో రైతులు సుభిక్షంగా వున్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా జలాశయాలు నీళ్లతో కళ కళ లాడుతున్నాయన్నారు. గత సీజన్లో రైతుల నుంచి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు ధాన్య సేకరణ చేయడమే కాకుండా ధాన్యం సేకరణ చేసిన 24 గంటలలో హమాలీ కూలీలతో సహా చెల్లించిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి,పౌరసరఫరాల శాఖ మంత్రితో మాట్లాడి రెండో పంటకు సంబంధించిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా చెప్పిన సూపర్ సిక్స్‌లో దాదాపు 90శాతం అమలు చేశామని రైతులను ఆదుకునేందుకై అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, తెలుగుదేశం నాయకులు చెముకుల శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, సత్యంరెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, ఆవుల వాసులతో పాటు టిడిపి క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కాకాణిని కలిసిన ఆత్మకూరు వైసీపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, జిల్లా వైసిపినేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బుధవారం నెల్లూరులోని వైసిపి కార్యాలయంలో ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు కలిశారు. రాష్ట్ర వైసిపి మహిళావిభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితను కూడా వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను అభినందించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విక్రమ్‌రెడ్డి, ఆత్మకూరు నాయకులు ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ పరిస్థితులను గురించి కాకాణి, విక్రమ్‌రెడ్డిలు చర్చించుకున్నారు. కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి జైలుకెళ్ళి వచ్చిన కాకాణిని వారు కలిసి అక్రమ కేసులు గురించి చర్చించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేసేందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో పార్టీ ఇచ్చే పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని, నాయకుని వెంట నడుస్తామని వారు పేర్కొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలను గురించి వారు కాకాణితో చర్చించారు. ఈకార్యక్రమంలో వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర వైసిపి ఎస్‌సిసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు మాముదూరు సుధాకర్‌రెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ముజీబ్, కె.హరికిషోర్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లురెడ్డి, బాలఅంకయ్య, నందవరం ప్రతాప్, జమ్రు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కాకాణిని ఘనంగా సన్మానించారు.

# ఆర్థిక అక్షరాస్యత, సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత, సైబర్‌నేరాలపట్ల తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఆత్మకూరులోని కెనరాబ్యాంక్ మేనేజర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్, డిగ్రీకాలేజిలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్‌షాపు నిర్వహించగా సురేష్‌బాబు అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులందరూ ఆర్థిక అక్షరాస్యతపట్ల అవగాహన పెంపొందించుకోవాలని, ఆర్థికప్రణాళికలను కూడా రూపొందించుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మోహన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉంటే ఎంతగానో ప్రయోజనకరమన్నారు. యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రజిత్‌మహాన్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్‌నేరాలపట్ల కూడా అవగాహన కలిగి ఉంటే మోసాలకు గురికుండా ఉండగలరన్నారు. తమ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదన్నారు. ఈ వర్క్‌షాపు సొసైటి ఫర్ సోషల్ ట్రాన్స్‌పరేషన్



ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్‌కుమార్‌ల పర్యవేక్షణలో జరిగింది. రీసోర్స్‌పర్సన్స్ అశోక్ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి వివరించగా మరో రీసోర్స్‌పర్సన్ సతీష్ ఇకెవైసి, పిన్‌నెంబర్, ఓటిపి తదితర అంశాల గురించి వివరించారు. ఈసందర్భంగా విద్యాలక్ష్మిపోర్టల్ పోస్టర్లను విడుదల చేశారు. ట్రైనర్స్ రాజేష్, విజయ్, కాలేజి ప్రిన్సిపాల్ విజయ భాస్కరరెడ్డిలు ప్రసంగించారు. కాలేజి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు సురక్షితం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంకు చెందిన పుల్లా మోహన్‌నాగవెంకట్(14)అనే బాలుడు మంగళవారం ఉదయం తప్పిపోగా స్థానిక ఎస్‌ఐ షేక్ జిలానీ ప్రత్యేకదృష్టి సారించి గాలింపుచర్యలు చేపట్టి ఆచూకీ సేకరించారు. బాలుడు కన్పించడం లేదని, వెతికినా కన్పించలేదని ఆబాలుడి తండ్రి ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెల్సిందే. ఎలాంటి ప్రత్యేక కారణాలు లేకున్నా ఇంటినుండి వెళ్ళిపోయాడని ఆయన పేర్కొన్నారు. ఎస్‌ఐ తమ సిబ్బందిద్వారా గాలింపు చర్యలు చేపట్టి బుధవారం ఉదయానికి ఆ బాలుడిని సురక్షితంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. తండ్రి ప్రసాద్‌కు సమాచారమిచ్చాడు. ఆయనరాగానే బాలుడిని అప్పగించారు. బాలుడి తండ్రి ప్రసాద్ ఎస్‌ఐకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం



**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ శ్రీ కాంతారమ్మ తల్లి ఆరాధానోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఇనమడుగు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ వి.కరుణాకర్ ఉచిత హోమియోవైద్యశిబిరాన్ని ఆశ్రమంలో నిర్వహించారు. ఈ క్యాంప్‌లో సుమారుగా 150మంది వారి వారి ఆరోగ్య సమస్యలుకు ఉచిత వైద్యసేవలను పొందారు. అందరికి బిపి చూసి వారి వ్యాధికి తగ్గ మందులను ఇచ్చారు. భక్తులకోరకు వైద్యశిబిరాన్ని నిర్వహించినందుకు, వారికి తక్షణ వైద్యము అందడం పట్ల భక్తులు ఆనందముతో అభినందనలు తెలిపారు. షుగరు, బిపి, కీళ్లనోప్పులు, గ్యాస్ సమస్యలు శ్వాసకోస వ్యాధుల రోగులు ఏక్కువగా వచ్చి సేవలు పోందారు.

## ఉర్దూ పాఠశాలను తనిఖీ : జిల్లా అధికారి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని పాతూరు నందు ఉన్న ఉర్దూ పాఠశాలను బుధవారం జిల్లా ఉన్నతాధికారి షేక్ కాజా మొహిద్దీన్ సందర్శించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి విద్యార్థుల అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అంశాలను కూలంకషంగా బోధించాలని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థుల ఎఫ్ఏ వన్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. సందర్భంగా ఆయనను ఎస్ఎంసి సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ భాష ఎస్ఎంసి చైర్మన్ ప్రవీణ్ ఇతర ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# డిటి స్వరూప్‌ను సన్మానించిన గార్లపాటి



డిప్యుటి తహశిల్దారు స్వరూప్‌ను సన్మానిస్తున్న గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల డిప్యుటి తహశిల్దారు స్వరూప్‌ను మాజీ ఉపమండలాధ్యక్షుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు ఘనంగా సన్మానించారు. బుధవారం కరటంపాడులోని ఉన్నత పాఠశాలలో గార్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు లక్ష రూపాయలవంతున చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమంలో స్వరూప్ అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వేణుగోపాల్‌నాయుడు డిటి స్వరూప్‌ను శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. గార్లపాటి సామాజికసేవలను, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి, వెచ్చిస్తున్న నిధులు గురించి డిటి కొనియాడారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్ మాలకొండరావు, సర్పంచ్ పూనుగుంట రేవతి, మాజీ సర్పంచ్ పఠాన్‌సాబ్జాన్‌ఖాన్, మాజీ ఉపసర్పంచ్ హనీఫ్, విద్యాకమిటి చైర్మెన్ ఖాదర్, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, రిటైర్డ్ విఆర్వో ఎం.వి.శేషగిరిరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాటి కుటుంబం నుంచి డీఆర్ ఛానల్‌ను కాపాడాలి

- వైసీపీతో చీకటి కాపురం చేస్తున్న టీడీపీ నేత మాలేపాటి
- కమిషన్ ఇవ్వలేదని నిందలు వేస్తున్న మాలెపాటి
- ఎమ్మెల్యే కావ్యకి చెడ్డపేరు తీసుకురావాలని చుస్తే సహించం
- మీడియా సమావేశంలో మండిపడ్డ దగదర్తి టీడీపీ నాయకులు



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబం నుంచి డీఆర్ ఛానల్‌ను కాపాడాలని, ఇప్పటి ఆక్రమించిన కాలువ శివాయి భూమిని వెలికితియ్యాలని మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి చెడ్డ పేరు తీసుకొచ్చేందుకు వైసీపీతో చీకటి కాపురం చేస్తున్న మాలేపాటి పద్ధతులు మానుకోవాలని దగదర్తి మండల టిడిపి నాయకులు మండిపడ్డారు. బుధవారం డిఆర్ ఛానల్ వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి టీడీపీ మండల కన్వీనర్ అల్లం హనుమంతరావు, కార్యదర్శి నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి, తలమంచి కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడు శీనయ్య, టీడీపీ నాయకులు గున్నం హరి కిషోర్ రెడ్డి, రైతులతో కలిసి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.రెండు రోజుల క్రితం మాలేపాటి సుబ్బానాయుడు డిఆర్ ఛానల్ పనులను పరిశీలించి పనులు నాశ్రీకంగా జరుగుతున్నాయని అసత్య ప్రచారాలు చేయడం జరిగిందన్నారు. దగదర్తి బుచ్చి రోడ్డులో ఉన్న ఆర్ అండ్ బి బ్రిడ్జి కింద సపోర్ట్ బల్లలు చూపించి పనులు నాసిరకంగా చేస్తున్నారని నిందలు వేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి బ్రీజీకి డీఆర్ ఛానల్‌కి ఏమి సంబంధం కూడా తెలియని మాలేపాటి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. డియర్ ఛానల్ కాంట్రాక్టర్ వద్ద కోటి యాభైలక్షలు కమిషన్ అడిగింది నిజం కాదా అని కమిషన్ ఇవ్వలేకపోవడంతో ఇలాంటి నిందలు వేయడం సబబు కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం లోనే కావలిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని చూసి ఓర్వలేక వైసీపీ వాళ్ళతో చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఇలాంటి నిందలు వేస్తే సహించేది లేదని మండిపడ్డారు. డిఆర్ ఛానల్ కాలువకు సంబంధించిన నాలుగు ఎకరాలు ఒకటిన్నర కోటి విలువ చేసే శివయి భూమిని ఆక్రమించు కుంది మీరు కాదా అని అన్నారు. మీరు నిజాయితీపరులైతే రేపు జెసిపి తీసుకొని వచ్చి నువ్వు ఆక్రమించుకున్న భూమిని కాలువకు ఇస్తావా అని సవాలు విసిరారు. ఇంకోసారి మా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి జోలికి వస్తే ఖబర్దార్ మాలేపాటిని అంతు తెలుస్తాం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పమిడి రవికుమార్ చౌదరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అల్లం హనుమంతరావు, దగదర్తి మండల అధ్యక్షులు, జలదంకి శ్రీహరి నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి, పులి శీనయ్య తలమంచి మేజర్ కెనాల్ నీటి సంఘం అధ్యక్షులు, గున్నం రెడ్డి హరీ కిషోర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, వడ్డే వెంకటేశ్వర్లు నాయుడు దగదర్తి నీటి సంఘ ఉపాధ్యక్షులు, పాపన మల్లికార్జున రెడ్డి చెన్నూర్ నీటి సంఘం అధ్యక్షులు, మాచు రవీంద్ర నాయుడు యూనిట్ ఇంచార్జ్, చేజర్ల ప్రభాకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్, పొంకం ప్రతాప్ యూనిట్ ఇంచార్జ్, వడ్డే వినయ్ కుమార్ అధ్యక్షులు, మద్దెల మల్లికార్జునరావు నీటి సంఘం అధ్యక్షులు, ప్రసాద్ నాయక్ ఏఎంసి డైరెక్టర్, బత్తల హాజరత్తయ్య, బొలిగండ్ల వెంకటరత్నం దగదర్తి సొసైటీ అధ్యక్షులు, డబ్బు రమణయ్య, ఐ–టీడిపి అధ్యక్షులు చేజర్ల ఇబ్రిన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సేవలు ప్రజలకు చేరువయ్యేలా జోనల్ అధికారులు

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో అన్ని మున్సిపల్ సేవలు ప్రజలకు చేరువయ్యాలా జోన్ల వారీగా అధికారులను కేటాయించి నిరంతరం పర్యవేక్షించనున్నామని కమిషనర్ వైఓ నందన్ తెలిపారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటారెడ్డి శ్రీధర్ రెడ్డి ఆలోచనల మేరకు నగరపాలక సంస్థ సిటీ పరిధిలో నలుగురు అధికారులను జోనల్స్ ఇన్చార్జిలుగా మున్సిపల్ కార్యకలాపాలను సులభతరం చేసేందుకు పర్యవేక్షకులుగా నియమించామని తెలిపారు. త్వరలో రూరల్ నియోజకవర్గంలో కూడా జోన్లవారీగా అధికారులను నియమించి మున్సిపల్ సేవలు ప్రజలకు చేరువయ్యేలా పర్యవేక్షించనున్నామని కమిషనర్ తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను క్రమం తప్పకుండా చేపడుతూ, 24 గంటల లోపునే గార్బేజిల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేసేలా సిబ్బందిని పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. 24 గంటల్లో గార్బేజిల నుంచి చెత్తను సేకరించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని, ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ్య సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని ఆదేశించారు. అన్ని వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి అని, సచివాలయాల వారిగా సంబంధిత శానిటేషన్ కార్యదర్శులు నూతన వ్యాపారాలను గుర్తించి వ్యాపారస్తులంతా ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా, క్రమం తప్పకుండా లైసెన్సులను రెన్యువల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి 14 రోజులకు ఒకసారి ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, గంబుజియా చేప పిల్లల పెంపకం తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ టి.పి.ఆర్.ఓ వాసు బాబు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, హార్టికల్చరల్ అధికారి నరసింహారావు, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గణేశునికి ఘనంగా ప్రత్యేక పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయతీ గురవయ్య సాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్‌ని తొమ్మిదవ రోజు ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గురవైశాల యూత్ సారథ్యంలో తాండ్ర సీతారావమ్మ తాండ్ర సుధాకర్ గణేశునికి పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం కల్పించడం జరిగింది. తొమ్మిదవ రోజు ఉదయం స్వామివారికి అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం పంపిణీ కూడా చేశారు. స్థానికంగా యువత ఉత్సాహంగా భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. ప్రత్యేకమైన పూల అలంకరణలో ఉన్న గణేష్‌ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్, సురేష్, రాకాసి చిన్నయ్య, సీనయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# అక్రమ కట్టడాలపై నియంత్రణ ఏదీ..



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో అక్రమ కట్టడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. కావలి గుర్రం వారి వీధిలో ఒక బహుళ అంతస్తు భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు జరిపించారు. అసలే అక్రమ కట్టడం దాంట్లో కోట్ల రూపాయల వ్యాపారం లైసెన్సు లేకుండా కొన్ని సంవత్సరాల నుంచి జరుగుతున్నప్పటికీ కావలి కమర్షియల్ టాక్స్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు. దీనికి కారణం ఏదై ఉంటుంది.. ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరైనా ఒక లారీలు పైపులు వేసుకో పోతుంటే టోల్గేట్ దగ్గర ఎక్కడో ఆపి లైసెన్సు లేదు దీనికి టాక్స్ కట్టాలిఅనే అధికారులు, సంవత్సరాల నుంచి ఈ గుర్రంవారి వీధిలో జరుగుచున్న అక్రమ వ్యాపారాన్ని ఎందుకు నిరోధించలేకపోతున్నారు. దీనిపై కమర్షియల్ టాక్స్ వారు ఎందుకు దృష్టి పెట్టలేకపోతున్నారు. కావలి పట్టణ వ్యాపారస్తులకు, ప్రజలకు, మిలియన్ డాలర్ల ప్రశ్న.. వీటిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై నిర్లక్ష్యంగా ఎవరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరుచున్నారు.

# జడ్పీలో కారుణ్య నియామకాలు



**నెల్లూర కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో మోహన్ రావుతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇద్దరికి బుధవారం కారుణ్య నియామకం కింద ఆఫీస్ సబార్డినేట్లుగా ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే ఉపాధి, గౌరవం, రాణింపు తథ్యం



- అందరికీ ఆరోగ్యం, నాణ్యమైన విద్య సంకల్పం
- దాతృత్వానికి సార్థకతచేకూర్చాలి
- నేటివరకు 98లక్షల స్కాలర్‌షిప్‌లు
- చెక్కుల పంపిణీలో దాత గార్లపాటి సందేశం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో నాణ్యమైన విద్యతోనే ఉజ్వలభవిష్యత్తు, ఉద్యోగం, ఉపాధి, గౌరవం, రాణింపు, సేవాఅవకాశం తదితరాలు తప్పకుండా లభిస్తాయని, అన్నివర్గాలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందాలన్న లక్ష్యం, సంకల్పంతోనే తమవంతుగా తమ గార్లపాటి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూతనిస్తున్నామని ఆత్మకూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి మెంబర్, మాజీ సర్పంచ్, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు పేర్కొన్నారు. ఫౌండేషన్ ద్వారా కోట్లాదిరూపాయలతో విద్యార్థులకు ఉపకరణాలు, స్కాలర్‌షిప్‌లు, మౌళికవసతులు కల్పిస్తున్న కరటంపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మెరిట్ విద్యార్థులకు బుధవారం స్కాలర్‌షిల పంపిణీ కార్యక్రమంలో వేణుగోపాల్‌నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసా మాలకొండరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో డిప్యుటితహశిల్దారు స్వరూప్ అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఏటా ఈ పాఠశాలలో టెన్త్‌లో 550మార్కులు సాధించిన విద్యార్థులకు కార్పోరేట్‌కాలేజిల్లో వారు విద్యాభ్యాసం గావించేలా గార్లపాటి ఫౌండేషన్ ద్వారా ఒక లక్ష రూపాయలవంతున స్కాలర్‌షిప్‌లను తమ స్వంత నిధులు అందజేస్తుంటారు. ఈదపా టెన్త్‌లో 550కన్నా అధికంగా మార్కులు సాధించిన టి.లాస్యచౌదరి, ఎండి సమిద్‌ఆలీ, పి.మేఘనలకు ప్రథమ ఇంటర్‌కుగాను 50వేలరూపాయలవంతున, గత ఏడాది అధికామార్కులు సాధించి అప్పట్లో 50వేలవంతున పొందిన ఎం.దాక్షాయని, జి.మేఘన, ఎం.రాకేష్, ఎస్‌కె అబ్జల్‌లకు ద్వితియ ఇంటర్‌కుగాను 50వేల రూపాయలవంతున చెక్కులను గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, డిటి స్వరూప్, ఇతర అతిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు తాము 98మంది విద్యార్థులకు 98లక్షల రూపాయల స్కాలర్‌షిప్‌లను అందజేశామని ఆయన వివరించారు. గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఆయన సోదరుడు, ల్యాంకోగ్రూప్‌ఆఫ్‌కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్‌చైర్మెన్ గార్లపాటి భాస్కరనాయుడు, మరో సోదరుడు, ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి సుబ్బారావులు అనేక సామాజిక సేవాకార్యక్రమాలను తమ స్వంత నిధులు కోట్లాదిరూపాయలతో నిర్వహించారు. తమ స్వగ్రామమైన కరటంపాడులో హైస్కూల్లో దాదాపు 2.5కోట్ల రూపాయలు ఇప్పటివరకు వెచ్చించి అనేక మౌళికవసతులు, భవనాలు,విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిఏటా విద్యార్థులందరికీ యూనిఫారం దుస్తులు, లాంగ్‌నోటుపుస్తకాలు, టెన్త్‌లో 550మార్కులు సాధించే విద్యార్థులందరికీ కార్పోరేట్ విద్యకోసం 1లక్షరూపాయల వంతున స్కాలర్‌షిప్‌లు అందజేస్తుంటారు. గ్రామంలో అందరికీ స్వచ్ఛమైన తాగునీరందించాలని వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసి ఉచితంగా సరఫరాచేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగ్గాఉండేలాన్న లక్ష్యంగా పంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను సమకూర్చారు. ప్రజలకు వైద్యసేవలందించేలా ఒక వాహనంద్వారా సిబ్బంది, మందులు ఏర్పాటుచేసి 11గ్రామాలకు వైద్యసేవలందిస్తుంటారు. వారి సేవలను కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న వారంతా వివరించి కొనియాడి గార్లపాటి సోదరులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా గార్లపాట వేణుగోపాల్‌నాయుడు ప్రసంగిస్తూ తాము



అరాకొరా వసతులతో విద్య అభ్యశించామని, ఉన్నత విద్యపొంది స్థితిమంతులమయ్యామని, పేదా,ధనిక తేడాలేకుండా ప్రతిభ ప్రాతిపదికన అందరికీ మెరుగైన నాణ్యమైన కార్పోరేట్ విద్య అందాలన్న లక్ష్యంగా తమవంతుగా తమగ్రామంలోని పాఠశాలకు కోట్లాదిరూపాయలతో అనేక కార్యక్రమాలు, స్కాలర్‌షిప్‌ల పంపిణీ అమలుచేస్తున్నామని, తామందించే సాయంతో విద్యార్థులు ఉత్తమవిద్య అందుకొని ఉజ్వలభవిష్యత్తుపొందితే తమ సేవలకు సార్థకత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అత్యంత శ్రద్ధతో చిత్తశుద్ధిగా బోధనగావిస్తున్నారని, విద్యార్థులు క్రమశిక్షణగా శ్రద్ధాసక్తులతో అభ్యశించాలని, మంచి మార్కులు సాధించాలని వేణుగోపాల్‌నాయుడు కోరారు. డిప్యుటి తహశిల్దారు స్వరూప్ మాట్లాడుతూ గార్లపాటి సోదరులు అందిస్తున్న సేవలు, నగదుపారితోషికాలు, కల్పించిన మౌళికవసతులు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వరప్రసాదమన్నారు. విద్యార్థులు శ్రద్ధాసక్తులతో అభ్యశించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్ మాలకొండరావు, సర్పంచ్ పూనుగుంట రేవతి, మాజీ సర్పంచ్ పఠాన్‌సాబ్జాన్‌ఖాన్, మాజీ ఉపసర్పంచ్ హనీఫ్, విద్యాకమిటి చైర్మెన్ ఖాదర్, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయిని శైలజ, సత్యవతి, ఉపాధ్యాయులు మాలకొండయ్య, మోహన్‌రావులు ప్రసంగించి గార్లపాటి సోదరత్రయం అందిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి కొనియాడారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ విఆర్వో ఎం.వి.శేషగిరిరావు, పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కార్మికులకు అండగా.. టీడీపీ నేతలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శానాయిపాలెం తాటిపల్లి గ్రామాలలో 25 మంది పేద డప్పు కార్మికులకు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తిక్కమనేని ప్రసాద్ నాయుడు సొంత నిధులతో తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి.తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ తో కలిసి డప్పు కార్మికులకు 25 డప్పులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పేద డప్పు కార్మికులకు ఎల్లప్పుడు కూటమి ప్రభుత్వం వెన్ను దండుగ నిలబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర రావు, రోళ్ళ వెంకటస్వామి, గుండపనేని శివాజీ నాయుడు, గుండప్ప నేని మనోహర్ నాయుడు, రాళ్ల రాజగోపాల్, చిమ్మరి ఉదయ్ భాస్కర్, పిల్లి నరసింహులు, కొంచెం కృష్ణయ్య, శేషం చిన్న వెంకటయ్య, కత్తి పెంచల నరసయ్య. తెగచర్ల పెంచల నరసయ్య, తెగచర్ల అంకయ్య, పులిచెర్ల అశోకు, ఎదల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.